క్లుప్తంగా

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

డిండి : మండల కేంద్రంలోని ఎడ్లగడ్డ తండాలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంజీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మద్దిలేటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రజల ఆర్థిక సామాజిక విషయాలను సర్వే రూపంలో పొందుపరచాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ శిబిరంలో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పాండురంగయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు కృష్ణయ్య, సంతోష్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి



పత్తి రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ

గుర్రంపోడు : పత్తి సాగు చేసిన రైతులందరూ ఈసారి తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బొల్లారం గ్రామంలో పత్తి రైతులకు యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతులు తమ ఫోన్ నంబర్లు మార్చుకోవాలంటే సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద పేర్లు మార్చుకోవాలన్నారు. కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకున్న తర్వాతనే సంబంధిత మిల్లులను పత్తిని తీసుకుని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జితేందర్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

డిండి: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను శనివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ. బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం తాటికోల్ వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మండలానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు శనివారం తెల్లవారుజామున చెర్కుపల్లి స్టేజీ సమీపంలో పోలీసులుదాడి చేసి మూడు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


కార్పొరేట్ సంస్థల సేవలు అభినందనీయం



జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ప్రతినిధులు, ఉపాధ్యాయులు

గుర్రంపోడు : స్వచ్ఛంద సంస్థలు, బహుళజాతి కంపెనీలు సీఎస్ఆర్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమని ఎంఈఓ నోముల యాదగిరి అన్నారు. శనివారం మండలంలోని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇండోఫిల్ కంపెనీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. 50 వేల మొక్కలు నాటే లక్ష్యంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు గురువారెడ్డి, శ్రీనివాసుల నాయుడు, కరణ్‌రెడ్డి, స్థానిక వ్యాపార వేత్త కజ్జం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి



వృద్ధుడి మృతదేహం

మిర్యాలగూడ అర్బన్ : చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందాడు. టూ టౌన్ ఎస్ఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కొంత కాలంగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో భిక్షాటన చేసుకుంటున్న 65ఏళ్ల వృద్ధుడు సెప్టెంబర్ 7న తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలో ఉండగా గుర్తించిన స్థానికులు 108సాయంతో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు తెలిపారు. అతడి మృతదేహాన్ని ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచామని గుర్తు పట్టిన వారు ఎవరైనా ఉంటే సెల్ నంబర్ 8712670150, 9966498185 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

దేవరకొండ : పట్టణానికి చెందిన సిగ్నమాన్ శ్రీను అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ వివేకానంద మొబైల్ యూత్ అసోసియేషన్ సభ్యులు శనివారం శ్రీను కుటుంబసభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలా సుమన్,ముశిని అంజిబాబు,ముశిని సత్యం,శివ, తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి



నిడమనూరు : బంద్‌లో పాల్గొన్న కాంగ్రెస్, సీపీఎం నాయకులు



హాలియా : వంటావార్పులో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్



మిర్యాలగూడ : బస్టాండ్ ఎదుట ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు



దేవరకొండ : బంద్‌ను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్, చిత్రంలో పలు రాజకీయ పార్టీ నాయకులు



కొండమల్లేపల్లి : బీసీ సంఘాలు, రాజకీయపార్టీల ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



మాడుగులపల్లి : రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం జస్టిస్ ఫర్ బంద్ శనివారం ప్రశాంతంగా ముగిసింది. తెల్లవారుజామునే ఆర్టీసీ బస్టాండ్ దగ్గర బీసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించగా సీపీఎం, సీపీఐ, ఎంసీపీఐయూ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, వడ్డెర సంఘం మద్దతు తెలిపాయి. దీంతో బస్టాండ్‌లోని ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. వ్యాపార సముదాయాలు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సహకరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరుగా ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బైక్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు రాకుండా బీజేపీ అడ్డుకుంటుదని తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బీజేపీ రాష్ట్రంలో శిఖండి పాత్ర పోషిస్తుందన్నారు.

దామరచర్లలో...

బీసీ జేఏసీ తలపెట్టిన బంద్ శనివారం దామరచర్లలో ప్రశాంతంగా జరిగింది. పలు పార్టీలు, సంఘాల నాయకులు మండలంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలను, విద్యా సంస్థలను, ప్రభుత్వ కార్యాలయాలను బంద్ చేయించి మండల కేంద్రంలోని అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొర్ర నాగునాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, బంటు కిరణ్, పోలేపల్లి ఉదయ్, సీపీఎం మండల అధ్యక్షుడు వినోద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వేములపల్లి : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ నాయకులు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బంద్ వేములపల్లి మండలంలో విజయవంతమైంది.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో బంద్ విజయవంతం అయింది. బీసీ జేఏసీ బంద్‌కు మండల కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి.

మాడుగులపల్లి : బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ మాడుగులపల్లిలో శనివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సీపీఎం నాయకులు ధర్నా చేపట్టారు.

హాలియా : బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శనివారం హాలియాలో చేపట్టి బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ బంద్ లో బీసీ జేఏసీ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఆయా పార్టీల నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, బీసీ సంఘాల ఆధ్వర్యం లో వంట వార్పు చేసి అక్కడే భోజనం చేశారు. బీసీ జేఏసీ బంద్‌కు మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి తమ మద్దతు తెలిపారు.

నిడమనూరు : బీసీ రిజర్వేషన్ల సాధనకు బీసీ జేఏసీ శనివారం చేపట్టిన బంద్ నిడమనూరులో ప్రశాంతంగా జరిగింది. విద్యా, వ్యాపార సంస్థలు సాయంత్రం వరకు మూతబడ్డాయి.

పెద్దవూర: బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తు చేపట్టిన బీసీ బంద్ ప్రశాంతంగా ముగిసింది. అన్ని రాజకీయ పార్టీలు బీసీ బంద్‌కు మద్దతు ఇచ్చినప్పటికీ కేవలం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలోనే బంద్ చేశారు. ఈ సందర్భంగా రాస్తారోకో నిర్వహించారు.

త్రిపురారం : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అన్ని పార్టీలు ఏకమై అమలు చేయాల్సిందేనని బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో సాగర్ రోడ్డుపై వివిధ పార్టీల బీసీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : నిరసన వ్యక్తం చేస్తున్న బీసీ సంఘం నాయకులు



పెద్దవూర : రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుర్రంపోడు : బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మండలంలో బంద్ విజయవంతమైంది. విద్యావ్యాపార సంస్థలు మూసివేశారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బీసీ రిజర్వేషన్ల సాధనలో భాగంగా శనివారం బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్రబంద్ మండల వ్యాప్తంగా విజయవంతం అయ్యింది. ఈ బంద్‌లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని బంద్‌ను పాటించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వ్యాపార షాపుల వద్దకు వెళ్లి మూసివేశారు.

నాగార్జునసాగర్ : నందికొండలో బీసీ జేఏసీ బంద్ సంపూర్ణంగా జరిగింది. ప్రభుత్వ,ప్రైవేటు విద్యాలయాలు మూసివేశారు. వ్యాపార సముదాయాలు, స్థానిక నాట్కో ఫ్యాక్టరీ, హోటల్స్ పూర్తిగా మూసివేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దేవరకొండ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం చేపట్టిన రాష్ట్ర బంద్ దేవరకొండలో ప్రశాంతంగా ముగిసింది. బంద్‌కు ఆయా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు .బంద్ నేపథ్యంలో ఉదయం నుండే బస్సులు బయటికి రాకుండా బీసీ సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నేతలు డిపో ఎదుట పెద్దఎత్తున బైఠాయించారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ బంద్‌లో పాల్గొని మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. అలాగే బీజేపీ ఆధ్వర్యంలో ఐబీ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి డిపో ఎదుట ధర్నా చేపట్టారు.

కొండమల్లేపల్లి : పట్టణ కేంద్రంలో బీసీ జేఏసీ నాయకులు చేపట్టిన బంద్‌ప్రశాంతంగా జరిగింది. ఈ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

డిండి: బీసీలకు 42శాతంరిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బంద్‌కు బీసీ నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మండలంలో అఖిల పక్ష పార్టీల నాయకులు నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ, పోలీస్ స్టేషన్ చౌరస్తా వద్ద బైఠాయించి వారు తమ నిరసన తెలిపారు.

పెద్దఅడిశర్లపల్లి : అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్దఅడిశర్లపల్లిలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు, ప్రజాసంఘాలు ధర్నా చేపట్టారు.

చందంపేట : ఉమ్మడి చందంపేట మండలంలో శనివారం బిసి బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా బీఆర్ఎస్,, బీసీ సంఘం నాయకులు శనివారం చందంపేట తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. బంద్‌తో వ్యాపార, సముదాయాల సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.



తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు



త్రిపురారం : సాగర్ రోడ్డుపై నిరసన తెలుపుతున్న బీసీ సంఘాలు, పలు రాజకీయ పార్టీల నాయకులు



హాలియా : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



వేములపల్లిలో..



అడవిదేవులపల్లి : షాపులను బంద్ చేయిస్తున్న నాయకులు



నాగార్జునసాగర్ : నాట్కో కార్యాలయాన్ని మూసివేయిస్తున్న బీసీ సంఘం నాయకులు



దేవరకొండ : తెల్లవారుజామున డిపో ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీసీ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు



దేవరకొండ : బీజేపీ ఆధ్వర్యంలో...



డిండి: రాస్తారోకో చేస్తున్న అఖిల పక్ష నాయకులు



గుర్రంపోడులో..



చందంపేట : తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



పెద్దఅడిశర్లపల్లి : అంగడిపేట జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న అఖిల పక్ష నాయకులు

హజ్ యాత్ర విజయవంతం కావాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పవిత్ర హజ్ యాత్ర విజయవంతం కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం రాత్రి మిర్యాలగడూ పట్టణంలోని బంగారుగడ్డలోని మదర్సాలో ఉమ్రా యాత్రకు వెళ్లే ముఫ్తీ ఇమ్రాన్, మౌజాం ఇషాక్, హఫీజ్ షాకీర్, అశ్వక్, ఇస్మాయిల్‌లను ఆయన శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి ఒక్క ముస్లిం మక్కాకు వెళ్లాలనుకుంటారుగాని అందరికీ అవకాశం రాదన్నారు. వచ్చిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే మక్కా వెళ్లాక మిర్యాలగూడ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖారీ నిజామొద్దిన్, మౌలానా యాసిర్, మౌలానా వలియుల్లా, సలీం, అహ్మద్‌చావుష్, నాసిర్‌మున్నాన్, మౌలానా ఖదీర్, చిలుకూరి బాలు, షేక్ జావెద్, దేశిడి శేఖర్‌రెడ్డి, అజారుద్దిన్, హఫీజ్, ఇలియాజ్, మోయిజ్, షరీఫ్, షేక్ అహ్మద్, రఫీ, ఇషాక్ సలీం తదితరులు పాల్గొన్నారు.



హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లింలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కార్ల షోరూమ్‌పై దాడి

రామగిరి (నల్లగొండ) : చర్లపల్లిలోని ఓ కార్ల షోరూమ్‌పై శనివారం దాడి జరిగింది. బీసీ బంద్ నేపథ్యంలో ఆందోళనకారులు ర్యాలీగా వచ్చి షోరూమ్‌పై దాడి చేశారని సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ దాడిలో షోరూమ్ అద్దాలు ధ్వంసమైనట్లు సిబ్బంది పేర్కొన్నారు. షోరూమ్ మేనేజర్ సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సైదాబాబు తెలిపారు.

రామ మందిరంలో మిల్లర్ల ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని పెద్ద బజారులో శ్రీరామ మందిరంలో నూతనంగా ఎన్నికైన మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ మందిరం కమిటీ సభ్యులు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాగా మిల్లర్స్ ప్రతినిధులు కర్నాటి రమేష్, రేపాల మధుసూదన్, అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోళ్ల రాంశేఖర్, కార్యదర్శి భాబీ, పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాములను కూడా సత్కరించడంతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తశ్లం అశోక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పూజలను నిర్వహిస్తున్న మిల్లర్లు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో ఆనాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

హాలియా : స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన 1985–86, 1992 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్వ విద్యార్థులు శనివారం హాలియా జెడ్పీహెచ్ఎస్, పెన్షనర్ల భవనంలో వేర్వేరుగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న నాటి మిత్రులందరూ ఏళ్ల తర్వాత మళ్లీ ఒకే వేదికపై కలుసుకోవడం ఆనందం వ్యక్తం చేశారు. వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్వ విద్యార్థి చిట్టిపోలు యాదగిరి, పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన సైకిల్ స్టాండ్‌ను గురువులచేత ప్రారంభింపజేశారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు నర్సింహరావు, ప్రభాకర్‌రావు, పాండరయ్య, హనుమంతరావు, యాదగిరిరెడ్డి, మోహన్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి. మల్లయ్య, సోమయ్య, ఎంఈఓ కృష్ణమూర్తి, పూర్వ విద్యార్థులు యాదగిరి, వెంకటేశం, శేఖర్, జలీల్, ఆంజనేయులు, మహేందర్, శంకర్, శ్రీను, వెంకటయ్య, షేక్ మహ్మద్ హుస్సేన్, వెంకటనారాయణ రెడ్డి, కొండయ్య, నాగిరెడ్డి, చంద్రశేఖర్, శ్రీను, నర్సింహా, రవీంద్రాచారి, శేఖర్, రవీందర్‌రెడ్డి, శ్రీదేవి, జ్యోతి, నాగలక్ష్మి, యాదమ్మ, విజయ, పద్మ, ఆశాబేగం పాల్గొన్నారు.